క్లుప్తంగా

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య


విద్యార్థులకు బూట్లు అందజేస్తున్న ఎంఈఓ

కామేపల్లి: ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని ఎంఈఓ వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం కొత్తలింగాల గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు వెంకటరమణ స్థానిక ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వితరణగా అందజేసిన షూ, బ్యాగు, బెల్ట్, టైలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నేడు దివ్యాంగులకు బస్‌పాస్‌లు

కామేపల్లి: ఖమ్మం టీజీఎస్‌ఆర్‌టీసీ ఆధ్వర్యాన మండలంలోని దివ్యాంగులకు 50 శాతం రాయితీపై బస్‌పాస్‌లను అందజేస్తున్నట్లు ఏపీఎం సురేందర్‌బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన దివ్యాంగులు సదరన్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, ఫొటో వెంట తెచ్చుకుని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కార్మికులకు దసరా కానుక అందించాలి

ఖమ్మంమయూరిసెంటర్: భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, కార్మికులకు దసరా కానుక అందించాలని తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారగోని ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం సంఘం జిల్లా అధ్యక్షుడు నిమ్మటూరు రామకృష్ణ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక తిరోగమన విధానాన్ని వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మీనారాయణ, యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్‌కె.చాన పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం


పోటీలు ప్రారంభిస్తున్న తహసీల్దార్ సుధాకర్

కామేపల్లి: క్రీడల్లో గెలుపోటములు సహజమని తహసీల్దార్ సుధాకర్ అన్నారు. మండల కేంద్రంలోని హైస్కూల్ ఆవరణలో మండల స్థాయి క్రీడా పోటీలు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. ప్రతీ విద్యార్థి చదువుతో పాటు క్రీడలపై ఆసక్తి చూపించి రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వెంకటేశ్వర్లు, ఎస్సై సాయికుమార్, ఉపాధ్యాయులు, పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	సరిపోదా శనివారం
వినోద	ద గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైం
సాయిరాం	100 క్రోర్స్
	హైడ్ ఎన్ సీక్
ఆదిత్య	టిక్లెట్స్
శ్రీనివాస	మత్తు వదలరా 2

- ఖమ్మం గాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	46	బచ్చలికూర	3
వంకాయ	48		20
బెండకాయ	30	పాలకూర	3
పచ్చిమిర్చి	28		20
కాకర	50	చుక్కకూర	3
బోడ కాకర	120		20
బీర	56	తోటకూర	3
దొండ	50		20
పొట్లకాయ	48	గోంగూర	5
చిక్కుడు	110		20
గోరుచిక్కుడు	48	మెంతికూర	2
క్యాబేజీ	24		20
క్యాలీఫ్లవర్	35	కొత్తిమీర	1
ఆలుగడ్డ	40		50
చామగడ్డ	48	పుదీన	1
క్యారెట్	66		25
క్యాప్సికం	56	-ఖమ్మం వ్యవసాయం	

విలయం నుంచి తేరుకుని..

- పూర్వ స్థితికి మున్నేరు పరీవాహక ప్రాంతాలు
- కూలిన ఇళ్లు, ప్రహరీల పునర్నిర్మాణం
- రోజువారీ పనుల్లో స్థానికులు
- పారిశుద్ధ్య పనులు ముగింపు దశకు


ఇంటికి మరమ్మతులు చేయిస్తున్న దృశ్యం

ఖమ్మంమయూరిసెంటర్: రాత్రికి రాత్రి కురిసిన భారీ వర్షంతో.. మున్నేరుకు వచ్చిన భారీ వరదలతో ఖమ్మంలోని పరీవాహక ప్రాంతాలు అతలాకుతలం అయ్యాయి. నీట మునిగిన ఇళ్లల్లో బురద పేరుకుపోయి, రోడ్లన్నీ బురద, వ్యర్థాలతో నిండిపోయాయి. పరీవాహక ప్రాంతాల్లో మున్సిపల్ అధికారులు పారిశుద్ధ్య పనులు యుద్ధప్రాతిపదికన చేపట్టి పూర్వ స్థితికి చేర్చారు. దీంతో 17 రోజుల తర్వాత పరీవాహక ప్రాంతాల్లో జనజీవనం రోజువారీ కార్యక్రమాలతో కొనసాగుతోంది. గోడలు, పై కప్పులు పోయిన వారు వాటిని పునర్నిర్మాణం చేసుకుంటున్నారు. అయితే అనేక కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న రూ.16,500లు రాకపోవడంతో బాధితులు ఆందోళన చెందుతున్నారు.

అప్పు తెచ్చి మరీ..

వరదలతో వందల తాకిడితో వందలాది ఇళ్లు మరమ్మతులకు గురయ్యాయి. వరదల నుండి తేరుకుంటున్న ప్రాంతాల్లో మరమ్మతులకు గురైన ఇళ్లను పునర్నిర్మించుకునేందుకు బాధితులు ఉపక్రమించారు. బయటకు వెళ్లి అద్దెలు చెల్లించి నివాసం ఉండలేక వారి నివాసాలకు మరమ్మతులు చేయించుకునే పనిలో నిమగ్నమయ్యారు. అటు ప్రభుత్వ సాయం అందక.. ఇటు చేతిలో చిల్లిగవ్వ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అప్పులు తెచ్చి మరీ నీడ కోసం రేకులు వేసుకుంటున్నామని బాధితులు వాపోతున్నారు. ఒక్కో ఇంటి మరమ్మతుకు రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షల వరకు ఖర్చు అవుతుందని, గూడు కోసం రూ.3 వడ్డీకి అప్పులు తీసుకోస్తున్నామని ఆవేదన చెందుతున్నారు.

రోజువారీ పనుల్లో..

వరదలతో ఏర్పడిన గాయం నుండి మెల్లమెల్లగా బయటపడుతున్న బాధితులు తమ రోజు వారీ కార్యక్రమాల్లోకి వెళ్తున్నారు. ముంపు ప్రాంతాల్లో డబ్బా కొట్లు పెట్టుకొని జీవనం సాగించే వారు కొట్టుతో పాటు సరుకులను వరదలతో కోల్పోగా.. తిరిగి తమ వ్యాపారాలను ప్రారంభించారు. విద్యార్థులు పాఠశాలలకు వెళ్తుండగా.. పెద్ద వారు కూలీ పనులకు, వృత్తి పనులకు వెళ్తున్నారు.


కొనసాగుతున్న పారిశుద్ధ్య పనులు..

మున్నేరు పరివాహకంలో వరద తాకిడికి గురైన ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు నిత్యం కొనసాగిస్తున్నారు. పారిశుద్ధ్యం మెరుగుపడినా రోజువారీగా రోడ్లు ఊడిపించడం, డ్రెయినేజీల్లో వ్యర్థాలను తొలగించడం, రోడ్ల వెంట వేస్తున్న చెత్తను ఎప్పటికప్పుడు తొలగించడం, ఇంటింటి చెత్త సేకరణ నిరంతరం కొనసాగేలా కేఎంసీ అధికారులు పర్యవేక్షణ చేస్తున్నారు. వరద ప్రభావ ప్రాంతాల్లో పారిశుద్ధ్య లోపంతో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్టు అధికారులు పేర్కొంటున్నారు.

ప్రభుత్వ సాయం అందలేదు


వరదలతో మా ఇంటి రేకులు, ఇంటిలోని సామగ్రి అంతా కొట్టుకుపోయింది. మా ఐదు కుటుంబాలకు ఒకే సముదాయంలో నివాసం ఉంటున్నాం. నిలువ నీడ లేక అప్పు చేసి రేకులు వేసుకుంటున్నాం. రూ.3 ల వడ్డీకి రూ.2.50 లక్షలు తెచ్చి ఇంటికి మరమ్మతులు చేయిస్తున్నాం. ప్రభుత్వ సాయం ఇప్పటి వరకు అందలేదు.

– మత్సా కృష్ణ ఉమా దంపతులు, వెంకటేశ్వరనగర్

సాయం త్వరగా అందితే బాగు..


మున్నేరు వరదలతో సర్వం కోల్పోయాం. ఈ సారి వచ్చిన భారీ వరదలతో తీవ్రంగా నష్టపోయాం. ఇంటి పై కప్పు పోవడంతో ఇంటిలో ఉండే పరిస్థితి లేకుండా పోయింది. ఇంటికి రేకులు వేయిస్తున్నాం. ఈ ప్రాంతం అంతా శుభ్రం అయింది. ఇప్పుడిప్పుడే తేరుకుంటున్నాం. ప్రభుత్వ సాయం త్వరగా అందితే బాగుంటుంది.

- ఎం.జోత్స్న, వెంకటేశ్వరనగర్

దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలి

- సమీక్షా సమావేశంలో కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య


అధికారులతో మాట్లాడుతున్న కమిషనర్

ఖమ్మంమయూరిసెంటర్: ఎల్ఆర్‌ఎస్ దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలని అధికారులను, సిబ్బందిని కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య ఆదేశించారు. గురువారం కేఎంసీ కార్యాలయంలోని సమావేశ మందిరంలో పంచాయతీ రాజ్, రెవెన్యూ, ఇరిగేషన్, టౌన్‌ప్లానింగ్ అధికారులతో కమిషనర్ సమీక్ష నిర్వహించారు. ఇప్పటి వరకు పరిశీలించిన దరఖాస్తుల సంఖ్య, పెండింగ్‌లో ఉన్న వాటి వివరాలను అధికారుల నుండి తెలుసుకున్నారు. దరఖాస్తుల పరిశీలన అంతా యాప్ ద్వారానే జరగాలని, వివరాలన్నింటిని యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. ఈ ప్రక్రియను వేగవంతం చేసేందుకు అదనపు సిబ్బందిని వినియోగించుకునేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డీటీసీపీఓ ప్రసాద్, సుడా సీపీవో వికాస్, ఏసీపీ వసుందర, పంచాయతీరాజ్, రెవెన్యూ, ఇరిగేషన్, టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.

స్వచ్ఛతా హీ సేవా పై..

నగరంలో నిర్వహిస్తున్న స్వచ్ఛత హీ సేవా–2024 కార్యక్రమంలో నగర ప్రజలను భాగస్వాములుగా చేయాలని కమిషనర్ అభిషేక్ అగస్త్య అధికారులకు సూచించారు. స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంపై శానిటేషన్, ఇంజనీరింగ్ అధికారులతో కమిషనర్ తన చాంబర్‌లో సమీక్ష నిర్వహించారు. పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కల్పించాలని, తడి, పొడి చెత్త వేర్వేరుగా చెత్త వాహనాలు అందించేలా అవగాహన పెంపొందించాలన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ ఏ.సంపత్‌కుమార్, ఈఈ ఏ.కృష్ణాలాల్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

సాగర్ జలాలు తక్షణమే విడుదల చేయాలి


మాట్లాడుతున్న నాగేశ్వరరావు

ఖమ్మంరూరల్: సాగర్ జలాలను తక్షణమే విడుదల చేసి అన్నదాతలను ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని వరంగల్‌క్రాస్‌రోడ్డులో గురువారం జరిగిన మండల రైతుసంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ... భారీ సాగర్ ఆయకట్టు కింద ఉన్న పొలాలు ఎండిపోతున్నాయని, సంబంధిత అధికారులు యుద్ధప్రాతిపదికన కాల్వ మరమ్మతులు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలన్నారు. అనంతరం కాచిరాజుగూడెంకు చెందిన సీపీఎం నాయకుడు పొన్నం కాశేశ్వరరావు సంస్మరణ సభలో నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో సీపీఎం మండల కార్యదర్శి నండ్ర ప్రసాద్, పి. వేలాద్రి, పి.సంగయ్య, పి.వెంకటరమణ, వి. సుదర్శన్‌రెడ్డి, దొడ్డ వెంకటప్పయ్య పాల్గొన్నారు.

అభ్యంతరాలపై ఫిర్యాదు చేయొచ్చు


మాట్లాడుతున్న ఎంపీడీఓ యర్రయ్య

నేలకొండపల్లి: ఓటర్ల జాబితాలపై అభ్యంతరాలు ఉంటే ఈ నెల 21 లోపు దరఖాస్తు చేసుకోవచ్చని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం అన్ని రాజకీయ పార్టీల నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కాగా తమ అభిప్రాయాలు తెలుసుకోకుండా తమ ఓట్లను ఏకంగా వార్డులను మార్చేశారని పలు పార్టీల నాయకులు అభ్యంతరం వ్యక్తం చేశారు. అదే విధంగా వివాహాలు జరిగి అక్కడ నుంచి వెళ్లి చాలా కాలం అయిన తరువాత కూడ ఇక్కడే ఓటర్లుగా ఉన్నారని ఫిర్యాదులు చేశారు. ఈ సమావేశంలో మండల పంచాయతీ అధికారి శివ, నాయకులు కె.వీ.రెడ్డి, కర్నాటి భానుప్రసాద్, పసుమర్తి శ్రీనివాస్, గుడవర్తి నాగేశ్వరరావు, ఏటుకూరి రామారావు, బ్రహ్మయ్య, పగిడికత్తుల రామదాసు, పగిడికత్తుల వెంకటేశ్వర్లు, ఎడ్ల తిరపయ్య, ఎండి.వాజీద్ తదితరులు పాల్గొన్నారు.

పీడీఎస్‌యూతో విద్యార్థుల్లో చైతన్యం


మాట్లాడుతున్న దొబ్బల శిరీష

ఖమ్మంమయూరిసెంటర్: కోట్లాది మంది విద్యార్థులకు సమాజ చైతన్యం కలిగించి సమర శీల పోరాట వేదికను అందించింది పీడీఎస్‌యూ అని పౌరహక్కుల సంఘం మాజీ జిల్లా ఉపాధ్యక్షులు దొబ్బల శిరీష, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి వెంకటేష్ అన్నారు. గురువారం సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ కార్యాలయంలో పీడీఎస్‌యూ 50 ఏళ్ల స్వర్ణోత్సవ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శాస్త్రీయ విద్య సాధనకు, విద్యార్థి హక్కులకు, విద్యారంగ సమస్యలపై పీడీఎస్‌యూ 30 ఏళ్లుగా సమరశీల పోరాటాలు నిర్వహించిందన్నారు. విద్యార్థుల స్కాలర్‌షిప్, మెస్‌చార్జీలు ధరలకనుగుణంగా పెంచాలని ఉద్యమించిందన్నారు. ఈనెల 30న ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా జరిగే సభకు విద్యార్థులు, ప్రగతిశీల వదిలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వినయ్, శ్రీను, హితేష్, వంశీ, యశ్వంత్, వెంకటేష్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు..

ధర్నాను జయప్రదం చేయండి

ఖమ్మంరూరల్: కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 30న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్‌లో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి ఎస్.సుదర్శన్ అన్నారు. గురువారం మండలంలోని కాచిరాజుగూడెంలో ధర్నాకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... ఇప్పటికే దేశంలో గతంలో ఎన్నడూ లేని విధంగా నిరుద్యోగం పెరిగిపోయిందని, ఫలితంగా యువత ఉపాధి లేక రోడ్డున పడ్డారన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.ఉప్పలయ్య, తోట చిన్న అప్పారావు, రాయల వెంకన్న, కొమ్ము భిక్షం, పెద్దపుల్లయ్య, చిన్ను ఉపేందర్, ఏసు, శివకృష్ణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ


పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

ఖమ్మం మామిళ్లగూడెం: తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నవంబర్ 22న హన్మకొండలో నిర్వహించనున్న విద్యార్థి యుద్ధభేరిని జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర వర్కింగ్ దామళ్ల సత్యనారాయణ కోరారు. ఈ మేరకు గురువారం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంక్షేమ శాఖ మంత్రిని వెంటనే ఏర్పాటు చేసి, సంక్షేమ హాస్టళ్లలోని పెండింగ్ బిల్లులు విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటరెడ్డి, నరసింహచారి, వీరేష్, దర్గేష్, రమేష్, సందీప్, రాధిక, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి


మాట్లాడుతున్న బసవరావు

ఖమ్మంఅర్బన్: రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్ల సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తూ ఆర్థికంగా ఇబ్బందులకు గురి చేస్తుందని, వెంటనే పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఖమ్మం రోటరీ నగర్ శాఖ అధ్యక్షుడు పి.బసవరావు అన్నారు. స్థానిక రామాలయం సెంటర్లో మూర్తి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, జిల్లా బాధ్యులు పూర్ణచంద్రరావు, వీరభద్రం, రోటరీనగర్ యూనిట్ బాధ్యులు గురవయ్య, దొడ్డ కృష్ణారావు, సూర్యనారాయణ, బండి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్యాయత్నం

నేలకొండపల్లి: మండలంలోని చెరువుమాధారానికి వివాహిత(20) గురువారం బీ కాంప్లెక్స్ మాత్రలు ఎక్కువ మోతాదులో మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఆమె అపస్మారక స్థితికి చేరుకోగా కుటుంబ సభ్యులు ఖమ్మం తరలించారు. అయితే, ఆమె ఆత్మహత్యాయత్యానికి కారణాలు తెలియాల్సి ఉంది.

అలుగు చప్టా మరమ్మతులు ప్రారంభం


పనులు ప్రారంభిస్తున్న నాయకులు

నేలకొండపల్లి: ఇటీవల వరదతో కొట్టుకుపోయిన చెరువు అలుగు చప్టా మరమ్మతులు గురువారం ప్రారంభమయ్యాయి. చప్టా దెబ్బతినడంతో మంగాపురంతండా, వల్లభి, రాయగూడెం, చెరువు మాధారం గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో పది కి.మీ. చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తుందని ఆయా గ్రామాల ప్రజలు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు ఆయన సూచనలతో మరమ్మతులు మొదలుపెట్టారు. కాంగ్రెస్ నాయకులు ఈవూరి శ్రీనివాస రెడ్డితోపాటు రాధాకృష్ణమూర్తి, దీరావత్ బాలాజీ, సూరేపల్లి రవి, సీత్యానాయక్, చీర్ల భాస్కర్, యడవల్లి శ్రీనివాసరావు, చిన్నానాయక్, రామదాసు పాల్గొన్నారు.

ఆర్డీఓకు వినతి


ఆర్డీఓకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

ఖమ్మంఅర్బన్: నాగపూర్–అమరావతి ఎక్స్‌ప్రెస్ హైవే రోడ్డు నిర్మాణం కింద ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ప్లాట్లు పోతున్నాయని, నష్టపోతున్న పేదలందరికీ ప్లాట్లు అందించిన తర్వాతనే భూ సేకరణ చేయాలని కోరుతూ పలువురు గురువారం ఆర్డీఓ గణేష్‌ను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హైవే ఎలైన్ మార్చాలని లేకుంటే, ప్లాట్లుపోతున్న పేదలకు మరో చోట స్థలం ఇచ్చిన తర్వాతనే భూమి సేకరించాలన్నారు. కోనేటి నారాయణ, చెరుకూరి రామయ్య, వాణీశ్రీ, పద్మావతి, భవానీ, కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం


నగదు అందజేస్తున్న ఐజేయూ నాయకులు

ఖమ్మం సహకారనగర్: ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన జర్నలిస్టు సమ్మయ్య కుటుంబానికి టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రూ.13,500 ఆర్థిక సాయాన్ని అందించినట్టు యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాంనారాయణ, జిల్లా అధ్యక్షుడు వనం వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం సమ్మయ్య నివాసంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. యూనియన్ కోశాధికారి జనతా శివ, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్, నగర కమిటీ కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస్, నాయకులు జనార్దన్, వేణుగోపాల్, కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులను ఆదుకోవాలి


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఖమ్మం మామిళ్లగూడెం: మున్నేరు వరద బాధితులను ఆదుకోవాలని కోరుతూ తెలంగాణ జనసమితి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేసింది. ఈ కార్యక్రమంలో టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్‌రావు, జిల్లా కన్వీనర్ వి.బాబు, నాయకులు జంగిపల్లి రవి, షేక్ సర్దార్, సత్యనారాయణ, నరసింహారావు, మోహన్, నాగేశ్వరరావు, రాజేందర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళల రిజర్వేషన్ అమలు చేయాలి


మాట్లాడుతున్న మాచర్ల భారతి

తిరుమలాయపాలెం: చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే అమలు చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా జిల్లా కార్యదర్శి మాచర్ల భారతి డిమాండ్ చేశారు. గురువారం మండలకేంద్రంలోని గజ్జల వెంకటయ్య భవనంలో ఇప్పల పుష్పావతి అధ్యక్షతన జరిగిన ఐద్వా మండలం మహాసభలో ఆయన మాట్లాడుతూ.. మహిళలు, యువతులపైన రోజురోజుకు అఘాయిత్యాలు పెరిగిపోతున్నాయని, చట్టాలు చేయటం కాదు వాటిని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. భవిష్యత్‌లో జరిగే పోరాటాలకు ఐద్వా కార్యకర్తల సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఐద్వా అధ్యక్ష కార్యదర్శులుగా బింగి నాగమణి, వేగినాటి మంగతాయి, గౌరవాధ్యక్షులుగా ఉప్పల పుష్పావతి, ఉపాధ్యక్షుడిగా సలవాది కాంతమ్మలతో పాటు సభ్యులను ఎన్నుకున్నారు. పయ్యావుల ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

'శ్రీ చైతన్య'లో మాక్ పోలింగ్

ఖమ్మం సహకారనగర్: నగరంలోని మమత రోడ్‌లోని శ్రీ చైతన్య ఒలంపియాడ్ పాఠశాలలో మాక్ పోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్యలు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు పునాది అని, ఓటు హక్కుపై విద్యార్థులకు అవగాహన కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో డీజీఎం చేతన్ మాదూర్, కో ఆర్డినేటర్ కృష్ణారావు, ప్రిన్సిపాల్స్ టీఎల్ఎన్ శర్మ, నాగప్రవీణ, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

తాగునీరు అందించాలి

ఖమ్మంమయూరిసెంటర్: కార్పొరేషన్ పరిధిలో 20 రోజుల నుంచి సరిగ్గా నీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రజలకు కనీసం తాగునీటిని అయిన అందించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మహమ్మద్ సలాం అన్నారు. గురువారం నగరంలోని సరిత క్లినిక్ సెంటర్‌లో సీపీఐ ముఖ్యుల సమావేశం నిర్వహించారు. ఎండీ.మజీద్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సమస్యలను పరిష్కరించడంలో అధికారులు విఫలమయ్యారన్నారు. నగర సహాయ కార్యదర్శి యానాలి సాంబశివారెడ్డి, త్రీటౌన్ ఏరియా కార్యదర్శి నూనె శేఖర్, ఎస్‌కె.చానా, జ్వాల నర్సింహారావు, శేఖర్ నాయక్, రెహమాన్, రమణ పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం


పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది

రఘునాథపాలెం: మండలంలోని రాంక్యాతండాలోని రామయ్య తండాలో ప్రగతిశీల యోజన సంఘం పీవైఎల్ ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఖమ్మంలోని సీవీఆర్ ఆస్పత్రి డాక్టర్ వేష, అక్షయ్ కుమార్, అబ్దుల్ శాదిక్ పాషా, స్నేహలత, ఎండి.మోదుగు మురళికిరణ్ సహకారంతో శిబిరం నిర్వహించి కొన్ని సంవత్సరాల నుంచి కిడ్నీ, లివర్, షుగర్ వ్యాధులతో బాధపడుతున్న బాధితులను పరీక్షించి మందులు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జాటోతో ప్రేమ్‌సింగ్, మండల కార్యదర్శి ఇస్లావత్ రమేష్, ధరావత రవి, జాటోతు భవసింగ్, మాస్‌లైన్ మండల కార్యదర్శి కీలోతు లక్ష్మణ్, నాయకులు కేలోతు పాపారావు, ధరావతు లక్ష్మణ్, రవి, గూగులోతు చంటి, ధరావత వస్తం, శ్రీను పాల్గొన్నారు.

వరద బాధితులకు చేయూత


సరుకులు అందజేస్తున్న డీఎఫ్ఓ సిద్ధార్థ్ విక్రమ్‌సింగ్

ఖమ్మంవన్‌టౌన్: ఇటీవల వచ్చిన భారీ వరదలకు సర్వం కోల్పోయిన బాధితులకు నగరంలోని హరివిల్లు అపార్ట్‌మెంట్ వాసులు చేయూతనిచ్చారు. ధంసలాపురంలో గురువారం ఇంటింటికి తిరుగుతూ నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా అటవీశాఖ అధికారి, ఐఎఫ్ఎస్ సిద్దార్థ్ విక్రమ్‌సింగ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 16వ డివిజన్ కార్పొరేటర్ మేడారపు వెంకటేశ్వర్లు, హరివిల్లు కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు తన్నీరు క్రిష్ణమూర్తి, గోపినాథ్, బొంతు మాధవరావు, సుధాకర్, వెంకట సూర్యనారాయణ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

స్పోర్ట్స్ టీ షర్ట్స్ పంపిణీ..

ఖమ్మంరూరల్: మండలంలోని రాజీవ్‌గృహకల్ప కాలనీలో వరద బాధితులకు ఖమ్మం ఫిట్ పోలీస్, ఖమ్మం రన్నర్ గ్రూప్స్ ఆధ్వర్యంలో రూ. 4లక్షల విలువైన స్పోర్ట్స్ టీషర్ట్స్‌ను పంపిణీ చేశారు. తహసీల్దార్ పి.రాంప్రసాద్, దార ప్రసాద్, ఇబ్రహీం, గోపి, నరేష్, వెంకట్, రామకృష్ణ, పాషా, రఫీ, తదితరులు పాల్గొన్నారు.